# వైద్యశాఖలో 432 పోస్టుల భర్తీకి పచ్చజెండా

## అనుమతిస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోని 432 ఖాళీల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. వివిధ క్యాటగిరీల్లోని 432 పోస్టులకు నియామకాలను అనుమతిస్తూ ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ శివశంకర్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. 54 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఒక్కోచోట ఇద్దరు చొప్పున సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, నలుగురు చొప్పున స్టాఫ్‌నర్స్‌లు, ఒక్కొక్కరు చొప్పున ఫార్మసిస్ట్ గ్రేడ్-2, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల ఖాళీలను భర్తీచేయాలని ఉత్తర్వుల్లో సూచించారు.

**ఆర్థికశాఖ ఆమోదించిన పోస్టుల సంఖ్య, క్యాటగిరీలవారీగా**

| పోస్టు క్యాటగిరీ | సంఖ్య | నియామక సంస్థ |
|---|---|---|
| సివిల్ అసిస్టెంట్ సర్జన్ | 108 | డిపార్ట్‌మెంట్ సెలక్షన్ కమిటీ |
| స్టాఫ్ నర్స్ | 216 | టీఎస్‌పీఎస్సీ |
| ఫార్మసిస్ట్ గ్రేడ్-2 | 54 | టీఎస్‌పీఎస్సీ |
| ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2. | 54 | టీఎస్‌పీఎస్సీ |
| **మొత్తం** | **432** | |